# ప్రజాపాలన

## హైదరాబాద్ ప్లస్

డిసెంబర్ 09- 2018
ఆదివారం
పేజీలు:8

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


# ఓట్ల లెక్కింపునకు విస్తృత ఏర్పాట్లు



**హైదరాబాద్ (ప్రజాపాలన):** ఈ నెల 11న ఓట్ల లెక్కింపునకు విస్త ృత ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ దాన కిశోర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 15 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు సంబంధించి 15 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లు మూడంచెల పటిష్ట భద్రత, సీసీ కెమెరాల నిఘా నీడలో ఉన్నాయి. ప్రతీ ఓట్ల లెక్కింపు కేంద్రంలో 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. లెక్కింపు కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి ప్రత్యేక టేబుల్, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్ ఉంటారని చెప్పారు. ఇప్పటికే లెక్కింపు సిబ్బందికి తొలి విడత శిక్షణ పూర్తి అయిందన్నారు. ఈ నెల 10న ఓట్ల లెక్కింపు సిబ్బందికి రెండో విడత శిక్షణ ఇస్తామని చెప్పారు. లెక్కింపులో ముందుగా మొదటి అర్ధగంటలో పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు, ఆ తర్వాత ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు చేయనున్నారు. కౌంటింగ్ ఏంజెట్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని, మొబైల్ ఫోన్లు, పేపర్లను కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించమని దాన కిశోర్ స్పష్టం చేశారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం.. తహసీల్దార్ సస్పెండ్




భద్రాద్రి కొత్తగూడెం: ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గార్ల తహసీల్దార్ జి. క ృష్ణను సస్పెండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రజత్ కుమార్ సైనీ ఉత్తర్వులు జారీ చేశారు. బయ్యారం మండలం తహసీల్దార్ పుల్లారావుపై కూడా చర్యలు తీసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.

# స్ట్రాంగ్ రూమ్స్ పహారా



**హైదరాబాద్ (ప్రజాపాలన):**ఎన్నికల్లో తుది ఘట్టమైన కౌంటింగ్‌కు రెండు రోజుల గడువు ఉండటంతో పోలీసు బందోబస్తు డ్యూటీ స్ట్రాంగ్ రూమ్స్ వద్దకు మారింది. నగర పరిధిలోని తొమ్మిది ప్రాంతాల్లోని 15 చోట్ల స్ట్రాంగ్ రూమ్స్/కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయి. మంగళవారం కౌంటింగ్ సైతం ఇక్కడే జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకున్న పోలీసులు స్ట్రాంగ్‌రూమ్స్ వద్దా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా మూడంచెల భద్రత కల్పించడంతో పాటు కొన్ని అదనపు చర్యలు తీసుకుంటున్నారు.

**ఈవీఎంల భద్రతా ఏర్పాట్లిలా...**

స్ట్రాంగ్ రూమ్‌లకు కేవలం ఒకే ద్వారం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. రూమ్‌కు డబుల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసి ఒకటి దాని ఇన్‌చార్జ్ వద్ద, మరోటి మెజిస్టీరియల్ అధికారాలున్న అధికారి వద్ద ఉంచారు.

- స్ట్రాంగ్ రూమ్స్ వద్ద 24 గంటలూ సాయుధ గార్డులను ఉంచడంతో పాటు అనునిత్యం సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. వీటి పక్కనే నిర్విరామంగా పని చేసే కంట్రోల్ రూమ్ నెలకొల్పి ఇందులో పోలీసులతో పాటు రెవెన్యూ అధికారినీ ఉంచారు. పవర్ కట్ లేకుండా చూస్తూనే... అదనంగా జనరేటర్ ఏర్పాటు చేశారు.
- మూడంచెల భద్రతలో భాగంగా తొలి అంచెలో (రూమ్ డోర్ దగ్గర) కేంద్ర సాయుధ బలగాలకు చెందిన వారు ఉంటున్నారు. దీనికోసం కనీసం ఒక సెక్షన్ (13 మంది) బలగాలు 24 గంటలూ అందుబాటులో ఉండేందుకు ఓ ప్లటూన్ (39 మంది) ప్రత్యేకంగా కేటాయించారు.
- రెండో అంచెలో రాష్ట్ర సాయుధ పోలీసులు, మూడో అంచెలో సాధారణ పోలీసు సాయుధ బలగాలను మోహరించారు.
- స్ట్రాంగ్‌రూమ్స్ ప్రాంగణంలోనే రూమ్ ప్రవేశ ద్వారం కనిపించేలా ఏర్పాటు చేసిన టెంట్స్‌లో అభ్యర్థుల ప్రతినిధులకు సౌకర్యం కల్పించారు. ఇలా అవకాశం లేని చోట సీసీ కెమెరాల ద్వారా స్ట్రాంగ్ రూమ్ ప్రవేశ ద్వారాన్ని టెంట్‌లో ఉండి చూసేలా, అప్పుడప్పుడు రూమ్స్ సమీపంలోకి స్వయంగా వెళ్లి పర్యవేక్షించే అవకాశం కల్పిస్తున్నారు.
- స్ట్రాంగ్‌రూమ్ ఉన్న ప్రాంగణం మొత్తాన్ని భద్ర తా వలయంగా పరిగణిస్తున్న పోలీసు అధికారులు అందులోకి పోలీసు ఉన్నతాధికారుల సహా ఎవరి వాహనాలను అనుమతించట్లేదు.
- రెండో అంచె భద్రతా వలయాన్ని దాటి ఈవీఎంలు ఉన్న స్ట్రాంగ్ రూమ్స్ సమీపంలోని వెళ్లే ప్రతి ఒక్కరి వివరాలు కచ్చితంగా కేంద్ర సాయుధ బలగాల వద్ద లాగ్‌బుక్‌లో ఎంట్రీ చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియనూ వీడియోగ్రఫీ చేస్తున్నారు.
- ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ప్రతి రోజూ స్ట్రాంగ్‌రూమ్స్‌ను పరిశీలించి ప్రధాన ఎన్నికల అధికారికి నివేదిక ఇచ్చేలా ఏర్పాటు చేశారు. ఈ అధికారులతో పాటు పోలీసు ఉన్నతాధికారులూ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించనున్నారు.
- స్ట్రాంగ్ రూమ్స్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బషీర్‌బాగ్ కమిషనరేట్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)కి అనుసంధానించారు. అక్కడి ద ృశ్యాలను ఎప్పటికప్పుడు ఇక్కడి సిబ్బంది పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు.

| నియోజకవర్గం | స్ట్రాంగ్‌రూమ్/కౌంటింగ్ కేంద్రం |
|---|---|
| ముషీరాబాద్ | ఎల్బీ స్టేడియం బ్యాడ్మింటన్ హాల్ |
| మలక్‌పేట | అంబర్‌పేట ఇండోర్ స్టేడియం |
| సనత్‌నగర్ | ఎంబీఏ కామర్స్ బిల్డింగ్, ఓయూ |
| సికింద్రాబాద్ | పీజీఆర్‌ఆర్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఓయూ |
| కార్వాన్ | గవర్నమెంట్ పాలిటెక్నిక్, మాసబ్‌ట్యాంక్ |
| యాకత్‌పుర | వనిత మహా విద్యాలయ, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ |
| చార్మినార్ | కమల నెహ్రూ పాలిటెక్నిక్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ |
| ఖైరతాబాద్ | కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, నార్త్ వింగ్, యూసుఫ్‌గూడ |
| జూబ్లీహిల్స్ | కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, సౌత్ వింగ్, యూసుఫ్‌గూడ |
| చంద్రాయణగుట్ట | లైబ్రరీ హాల్, నిజాం కాలేజ్ |
| నాంపల్లి | బాక్సింగ్ హాల్, ఎల్బీ స్టేడియం |
| అంబర్‌పేట | రెడ్డి ఉమెన్స్ కాలేజ్, వైఎంసీఏ |
| బహదూర్‌పుర | సాంకేతిక విద్యాభవన్, మాసబ్‌ట్యాంక్ |
| గోషామహల్ | కోఠి ఉమెన్స్ కాలేజ్ ఆడిటోరియం |
| కంటోన్మెంట్ | వెస్లీ కాలేజ్, సికింద్రాబాద్ |

# సర్వేలు ఎలా ఉన్నా కూటమిదే అధికారం: కోమటిరెడ్డి

నల్లగొండ: సర్వేలు ఎలా ఉన్నా అధికారం ప్రజాకూటమిదే అని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ తాను భారీ మెజార్టీతో గెలవబోతున్నానని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ చిల్లర రాజకీయాలను నల్లగొండ ప్రజలు నమ్మలేదన్నారు. నకిరేకల్‌లో చిరుమర్తి, మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి గెలుస్తారని అన్నారు. ప్రజాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.



# భూపాలపల్లిలో ప్రజాకూటమికే అనుకూలం..?

## •రసవత్తర పోరులో తలకిందులైన అంచనాలు
## •చాపకిందనీరులా శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలు
## •ఎన్నికల పోరులో చతికిల పడిన బిజేపి

చిట్యాల8(జయశంకర్ భూపాలపల్లి): భూపాలపల్లి నియోజక వర్గంలో రసవత్తరంగా కొనసాగిన పోటీలో ఆయా పార్టీల అంచనాలు తలకిందులయ్యాయి. కొన్ని పార్టీల ద్వితీయశ్రేణి నాయకులు, పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం కారణంగా ఓటర్లలో నిరుత్సాహం కనిపించింది. ఫలితంగా ప్రత్యామ్నాయంగా మరో పార్టీ వైపు మొగ్గు చూపడంతో ఆ పార్టీ అభ్యర్థికి అదృష్టం కలిసి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ ఆదేశానుసారంగా చాపకింద నీరులా విస్తృతంగా శ్రమించారు. ఫలితంగా ఓటర్లు ప్రజా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి వైపు మొగ్గు చూపారు. బలంగా ఉన్న పార్టీల్లో ఎన్నికల సమయానికి చతికిల పడ్డాయి. ఫలితంగా భూపాలపల్లిలో ప్రజా కూటమి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి వైపు ప్రజలు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజా కూటమి తరపున గండ్ర వెంకటరమణ రెడ్డి, టీఆర్ఎస్ నుండి సిరికొండ మధుసూదనాచారి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి గండ్ర సత్యనారాయణరావు, బిజెపి నుండి చందుపట్ల కీర్తి రెడ్డి పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. ఈ మేరకు నలుగురి మధ్య ఉత్కంఠ భరితంగా ఎన్నికలు సాగే అవకాశాలు కనిపించాయి. ఇలాంటి పరిస్థితులలో ఎన్నికల నాటికి కొన్ని పార్టీలు ఓటర్లను ఆకర్షించలేక చతికిల పడ్డాయి. నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆయా పార్టీలు వెనుకబడి పోయాయనే సంకేతాలు కనిపించాయి. గెలుపు దిశగా ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీ అభ్యర్థి కొంత వెనుకంజ వేయడం తో పాటు నాయకులు, కార్యకర్తలు చేసిన అశ్రద్ధ కారణంగా ఆ అభ్యర్థిని ఓటమి అంచులకు తీసుకు వచ్చినట్లు ఆయా గ్రామాల్లో జోరుగా చర్చించుకుంటున్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని చిట్యాల, రేగొండ, ఘణపురం, శాయంపేట, టేకుమట్ల, భూపాలపల్లి మండలాల్లోని పోలింగ్ సరళిని పరిశీలిస్తే కూటమి అభ్యర్థికి అనుకూల పవనాలు వీచినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా రసవత్తర పోరులో ఓటర్లు తనకు అనుకూలంగా వేశారని తనదే విజయం అని టిఆర్ఎస్ అభ్యర్థి సిరికొండ మధుసూదనా చారి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి సత్యనారాయణరావులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది అనేది ఈనెల 11న జరిగే లెక్కింపు కార్యక్రమం వరకు వేచి చూడాల్సిందే.

# ఓటేసేందుకు నగరవాసుల విముఖత



హైదరాబాద్: మహానగరంలో పోలింగ్ శాతం మళ్లీ నిరుత్సాహ పరిచింది. శుక్రవారంతోపాటు వారంతం కావడంతో చాలా మంది సెలవులు తీసుకుని కుటుంబాలతో కలిసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. నగరంలో ఉన్న వారు సైతం ఓటు వేసేందుకు నిరాసక్తత కనబరిచారు. హైదరాబాద్‌లో జిల్లాలో 50.86%, మేడ్చల్ జిల్లాలో 54.99% పోలింగ్ నమోదైంది. ఓటింగ్‌లో పాల్గొనాలని అధికారులు, పార్టీలు అనేక విజ్ఞప్తులు చేసినా.. నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోనూ ఆశించిన స్థాయిలో పోలింగ్ జరగలేదు. పోలింగ్ బూత్‌లు, ఓటరు స్లిప్‌లకు ఆధునిక సాంకేతిక సహాయం అందుబాటులోకి వచ్చినా, అనేక చోట్ల ఓట్ల గల్లంతు, నివాసాల నుండి సుదూర ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటుతో చాలా మంది ఓటేసేందుకు విముఖత చూపినట్లు తెలుస్తోంది.

మరోవైపు నగరంలో ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, పలు చోట్ల ఈవీఎంలు మొరాయించిన అంశం కూడా పోలింగ్‌పై ప్రభావాన్ని చూపింది. ఓటు గల్లంతైన వారిలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల, దర్శకుడు రాజమౌళి సతీమణి రమ తదితర ప్రముఖులుండటం గమనార్హం. నియోజకవర్గాల వారీగా చూస్తే.. మల్కాజిగిరిలో 51.68%, కుత్బుల్లాపూర్‌లో 55.77%, కూకట్‌పల్లిలో 57.72%, ఉప్పల్‌లో 51.04% నమోదు కాగా, ఎల్బీనగర్‌లో 49%, మహేశ్వరంలో 55.09%, రాజేంద్రనగర్‌లో 57.29% ,శేరిలింగంపల్లిలో 48% పోలింగ్ నమోదైంది. ముషీరాబాద్‌లో 51.34%, అంబర్‌పేట్‌లో 55.20%, ఖైరతాబాద్‌లో 54%, జూబ్లీహిల్స్ 54.60%, సనత్‌నగర్‌లో 52.63%, నాంపల్లిలో 44.02%, సికింద్రాబాద్‌లో 57%, మలక్‌పేటలో 55.54%, కార్వాన్‌లో 50.89%, గోషామహల్‌లో 50.28%, చార్మినార్‌లో 46.03%, చంద్రాయణగుట్టలో 48%, యాకుత్‌పురాలో 45%, బహదూర్‌పురాలో 49.50%, కంటోన్మెంట్‌లో 48.90% ఓట్లు మాత్రమే పోలయ్యాయి.

భారీగా తగ్గిన పోలింగ్

2014తో పోలిస్తే శుక్రవారం జరిగిన ఎన్నికల్లో నగరంలో పోలింగ్ తగ్గింది. 2014లో హైదరాబాద్‌లో 53% పోలవగా, ఈ ఎన్నికల్లో 50.86% నమోదైంది. 2014తో పోలిస్తే ముషీరాబాద్, సనత్‌నగర్,నాంపల్లి,కార్వాన్, గోషామహల్, చార్మినార్, చంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం తగ్గిపోగా, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్, మలక్‌పేట తదితర నియోజకవర్గాల్లో పెరిగింది.

# తెరాస నాయకుడి దురుసు ప్రవర్తన

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హిల్‌కాలనీ బాలికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న బీఎల్‌వో(అంగన్‌వాడీ కార్యకర్తలు) సుధా, శారదాదేవిలపై స్థానిక తెరాస నాయకుడు కాటుక కృష్ణ దురుసుగా ప్రవర్తించారు. అధికారుల అనుమతి లేకుండా కేంద్రంలోకి ప్రవేశించి బీఎల్‌వోలను దుర్భాషలాడటంతో వారు కొంతసేపు విధులను బహిష్కరించారు. సాగర్ ఎస్సై శీనయ్య వచ్చి సర్ది చెప్పడంతో తిరిగి విధుల్లో కొనసాగారు. తమపై దురుసుగా ప్రవర్తించిన కాటుక కృష్ణపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## ఎవరు గెలుస్తారని ఎదురు చూపు

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఎవరు గెలుస్తారని ఎదురు చూస్తున్నారు.గత నెల రోజులుగా గ్రామాలలో ఎలక్షన్ పండుగ వాతావరణం కనిపించింది.అన్ని పార్టీల నాయకులు ఒకరి తర్వాత ఒకరు గ్రామాల్లోకి వచ్చేవారు.గ్రామంలో మహిళలు యువకులు అధిక సంఖ్యలో ఉండేవారు.ఎలక్షన్ అయిపోయిన మరసటి రోజు వారి వారి పనుల్లోకి వెళ్లిపోయారు.

## జిల్లాకేంద్రంలో 65.99 శాతం పోలింగ్

కామారెడ్డి : జిల్లాకేంద్రంలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో 65.99శాతం పోలింగ్ నమోదైంది. 33వార్డుల్లో 61 పోలింగ్ కేంద్రాల పరిధిలో 49327 ఓటర్లుండగా 32555 ఓట్లు పోలయ్యాయి. 24646 పురుషులకుగాను 15937 ఓట్లు పోలయ్యాయి. 24671 మహిళలకుగాను 16618 ఓట్లు పడ్డాయి. గతంలో కన్నా ఈ సారి పోలింగ్ శాతం పెరిగినా ఓటర్ల సంఖ్య బాగా తగ్గింది. సుమారు 2000–2500 ఓట్లు గల్లంతైనట్లు తెలుస్తోంది. ప్రతి బూత్‌ల పరిధిలో వందలాది మంది ఓట్లు లేవని కేంద్రాల వద్ద నిరసన తెలిపారు.

కామారెడ్డి : బీఎస్పీ అభ్యర్థి కొత్తపల్లి మల్లయ్య టేక్రియాల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

– దోమకొండ మండలంలో సాధారణ ఎన్నికల పోలింగ్‌లో ఈ సారి మహిళలదే పైచేయిగా నిలిచింది. పురుష ఓటర్లు 79 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళా ఓటర్లు 84 శాతం వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 11,373 మంది ఉండగా 9559 మంది ఓటు వేశారు.

కామారెడ్డి గ్రామీణం: కామారెడ్డి ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు వారి స్వగ్రామాల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో ఎంపీపీ లద్దూరి మంగమ్మ, శాబ్దిపూర్‌లో జడ్పీటీసీ నిమ్మమోహన్‌రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.

## జిల్లా కేంద్రానికి చేరుకున్న ఈవీఎంలు, వీవీప్యాట్లు

కామారెడ్డి : కామారెడ్డి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి రాత్రి ఈవీఎంలు, వీవీప్యాట్లు చేరుకున్నాయి. పీవోలు, ఏపీవోలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో అధికారులకు అప్పగించారు. పంపిణీ చేసిన సామగ్రిని అధికారులు జాబితావారీగా సరిచూసుకున్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లను కళాశాలలోని గదుల్లో భద్రపరిచారు. శనివారం ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలిస్తామని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



దేవరకొండ: కొండమల్లేపల్లి మండలం జోగ్యా తండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నాగార్జున సాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న జోగ్యాతండా వద్ద రమావత్ పవన్ (11) అనే బాలుడు తన స్నేహితుడితో కలిసి రోడ్డు పక్కన నిలబడ్డాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు నుంచి వేగంగా వచ్చిన కారు మూలమలుపు వద్ద అదుపుతప్పి వారిని ఢీకొట్టి ఆపకుండా వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో రమావత్ పవన్ అక్కడికక్కడే మృతి చెందగా మరో బాలుడికి గాయాలయ్యాయి. ప్రమాదకరమైన మూలమలుపు అని తెలిసినప్పటికీ అధికారులు ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో అధికారుల తీరును నిరసిస్తూ మృతదేహంతో రహదారిపై మృతుని బంధువులు, తండావాసులు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు, సర్పంచ్ వచ్చి సూచికలు ఏర్పాటు చేయిస్తామని.. నిందితుడిని పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆందోళన విరమించారు.

# మార్గశిర మహాలక్ష్మి!



వీనవెంత్ర బంగారం కొనుక్కున్నా, ఆస్తిపాస్తులు కలిసొచ్చినా, ఉద్యోగం వరించినా, పెళ్లి సంబంధం కుదిరినా, సంతానం కలిగినా... అదంతా అమ్మ అనుగ్రహంగానే ఆ ప్రాంతవాసులు భావిస్తారు. ఈ భక్తిభావనే అమ్మపట్ల వారికున్న అచంచలమైన విశ్వాసాన్ని వెల్లడిస్తోంది. పిలిస్తే పలికే తల్లిగా, కోరిన వరాలను తీర్చే కనకమహాలక్ష్మిగా భక్తులు అమ్మవారిని ఆరాధిస్తారు. గరాలేయం, ప్రత్యేక మందిరం లాంటి ఏర్పాట్లు లేకుండా బహిరంగ మండపంలో కొలువుదీరిన అమ్మరూపం కడు రమణీయం.

'లక్ష్మీ రూపేయతే రూపం, లక్ష్మీ రూపేయతే కులమ్, లక్ష్మీ రూపేయతే విద్యాం, సర్వా లక్ష్మీ ర్విశిష్యతే...' అంటూ శంకర భగవానుడు స్తుతించినా, 'కలశాబ్ది కూతురట గంభీరాలకే మరుదు, తలపలోక మాతయట దయ మరి ఏమరుదు...' అంటూ అన్నమాచార్యులు కీర్తించినా అవన్నీ అమ్మ విశిష్టతను తెలిపేవే. అంతటి మహిమగల తల్లి విశాఖపట్నంలోని బురుజుపేట ప్రాంతంలో కనకమహాలక్ష్మిగా ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవంగా భాసిల్లుతోంది.

స్థలపురాణం

పూర్వం విశాఖనగరాన్ని పాలించిన రాజులు అమ్మవారిని వైశాఖేశ్వరి పేరుతో కొలిచేవారు. వీరితోపాటూ కళింగరాజులూ కనక మహాలక్ష్మిని ఆరాధించేవారనీ, మొక్కులూ, కానుకలూ చెల్లించేవారనీ స్థలపురాణాలు తెలియజేస్తున్నాయి. విశాఖ రాజుల కోటబురుజు ఈ ప్రాంతంలోనే ఉండేదనీ అది కాలక్రమేణా బురుజుపేటగా స్థిరపడిందనీ ఇక్కడివారు చెబుతారు. ఓసారి కొందరు శత్రు రాజులు వైశాఖీరాజ్యం మీద దండెత్తినప్పుడు తమ ఇలవేల్పును వారికి దొరక్కుండా ఉంచడం కోసం వైశాఖేశ్వరి విగ్రహాన్ని పక్కనే ఉన్న బావిలో పడేశారు. ఈ క్రమంలో అమ్మవారి వామహస్తం విరిగిపోయింది. కొంతకాలం తర్వాత అమ్మవారు ఒక భక్తురాలి కలలో కనిపించి, 'నేను కనకమహాలక్ష్మీదేవిని.

ఈ బావిలో ఉన్నాను. నన్ను బయటకు తీసి, గుడి కట్టించమని' ఆజ్ఞాపించింది. ఆ భక్తురాలు బావి దగ్గరకు వెళ్లి చూసేసరికి దివ్యకాంతులు కనిపించాయి. దాంతో తనకు వచ్చింది కల కాదనీ అది కనకమహాలక్ష్మి అమ్మవారి ఆజ్ఞనీ భావించిన ఆ భక్తురాలు విగ్రహాన్ని బయటకు తీసి గుడిని ఏర్పాటు చేసిందని భక్తులు చెబుతారు.

ఒకప్పుడు ఇరుకు వీధులతో ఉండేదీ ప్రాంతం. 1917వ సంవత్సరంలో వీధి వెడల్పు చేసేందుకు విశాఖ మున్సిపాలిటీ అధికారులు ఈ విగ్రహాన్ని మూలస్థానం నుంచి 30 అడుగుల దూరం జరిపించారు. అదే సమయంలో ఈ ప్రాంతంలో ప్లేగు వ్యాధి ప్రబలి, ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడంతో విశాఖ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇదంతా అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే జరిగిందని భావించిన ప్రజలు ఆ విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ప్రతిష్ఠించారట. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి ప్రజలు ఆరోగ్యవంతులయ్యారనీ, ఇదంతా కనక మహాలక్ష్మి మహిమేననీ పూర్వీకులు చెబుతారు.



గోపురం లేని ఆలయం..

శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ ఆలయానికి గోపురం లేదు. గతంలో ఎన్నోసార్లు గోపురాన్ని నిర్మించడానికి ప్రయత్నించినా ఏవేవో ఆటంకాలు ఎదురయ్యేవి. దాంతో అమ్మవారి అభీష్టం మేరకు బహిరంగ మండపంలో ఉంచి, పూజాదికాలనూ, ఉత్సవాలనూ సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు.




ఆలయానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే సిరుల తల్లిని పసుపు, కుంకుమలతో పూజించడం ఈ ఆలయం ప్రత్యేకత. పసిబిడ్డలనూ, కొత్తగా కొన్న బంగారాన్నీ మొదట కనకమహాలక్ష్మి వద్దకే తీసుకురావడం పూర్వం నుంచీ వస్తున్న ఆనవాయితీ.

మార్గశిరంలో విశేష ఉత్సవాలు...

కనకమహాలక్ష్మి అమ్మవారికి ఏటా మార్గశిర మాసంలో విశేష ఉత్సవాలు నిర్వహిస్తారు. మార్గశిర గురువారం చల్లని తల్లికి అత్యంత ప్రీతిపాత్రమైనదనీ, ఆ రోజున అమ్మను దర్శించుకుంటే సకల శుభాలూ చేకూరుతాయనీ భక్తుల విశ్వాసం. అందుకే మార్గశిర మాసంలో ప్రతి బుధవారం రాత్రి 12 గంటల నుంచే నాదస్వర వాయిద్యాలూ, వేద మంత్రాలతో శ్రీలక్ష్మికి అభిషేకాలూ, కుంకుమ పూజలూ ప్రారంభమవుతాయి. ఈ ప్రక్రియల అనంతరం అమ్మవారి దర్శనం ఓ సంబరంలా కొనసాగుతుంది. ఆలయంలో రథోత్సవ వేడుకను కన్నుల పండగగా నిర్వహిస్తారు. శ్రావణమాసంలో మంగళ, గురు, శుక్రవారాలూ, పూరి?మ తిథి లాంటి పర్వదినాల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలూ, నోములూ, వ్రతాలూ నిర్వహిస్తారు. తిరుపతిలో మాదిరిగానే ఇక్కడ కూడా అమ్మవారికి అష్టదళ సువర? పద్మారాధన జరుగుతుంది. ఆకుపచ్చని వస్త్రాలు ధరించి భక్తులు మాలధారణ చేపడతారు. దసరా శరన్నవరాత్రుల్లో మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలూ జరుగుతాయి. వీటిలో పాల్గొనడానికి ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

ఇలా చేరుకోవచ్చు...

ఈ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో రామక ృష్ణ? బీచ్, అయిదు కిలోమీటర్ల దూరంలో కైలాసగిరి, పదిహేను కిలోమీటర్ల దూరంలో సింహాచలం లాంటి ప్రసిద్ధ పర్యటక ప్రదేశాలు ఉన్నాయి. విశాఖ చేరుకోవడానికి రైలు, రోడ్డు, వాయు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్ల నుంచి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం మీదుగా ప్రయాణించే బస్సు ప్రతి పది నిమిషాలకొకటి సిద్ధంగా ఉంటుంది.

# చిన్నా

## విక్టరీ.. క్లిక్



అస్తమించే సూర్యుడు, ప్రశాంత సాగరం.. విహరించే గువ్వలు, రాలిపోయే ఆకులు.. ప్రకృతిలో ఏది చూసినా ఓ అద్భుత దృశ్యకావ్యమే. ప్రకృతిలో మమేకమైన సుందర ప్రదేశాలెన్నో. తమ కెమెరాల్లో ఆ అందమైన చిత్రాలను బంధించి ఇద్దరు భారతీయులు.. గ్లోబల్ ఫొటోగ్రఫీ అవార్డు అందుకున్నారు.

భారతదేశానికి చెందిన దర్పణ్ బాసక్, అంకిత్ కుమార్ అనే ఇద్దరు ఫొటోగ్రాఫర్లు ఈ సంవత్సరానికి గానూ ప్రఖ్యాత ట్రావెల్ ఫొటోగ్రాఫర్ అవార్డు గెలుచుకున్నారు. సాయం సంధ్యా సమయాన ఓ చిన్నారి సముద్రంలోకి ఆనందంతో పరుగెత్తుతున్న ఫొటో తీసిన దర్పన్ 'యంగ్ ట్రావెల్ ఫొటోగ్రాఫర్' అవార్డు దక్కించుకున్నాడు. టాంజానియాలోని నట్రాన్ సరస్సులో గుంపుగా ప్రయాణిస్తున్న ఫ్లెమింగోలను తన కెమెరాలో బంధించిన అంకిత కుమార్ అండర్-14 విభాగంలో ట్రావెల్ ఫొటోగ్రఫీ అవార్డు పొందాడు.

ప్రతిభకు దర్పణం ..ఎవరి దగ్గర శిక్షణ తీసుకోకుండా.. దర్పణ్ ఫొటోగ్రఫీ స్వయంగా తానే నేర్చుకున్నాడు. 2012 నుంచి ఫొటోగ్రఫీని తన కెరియర్‌గా ఎంచుకున్నాడు. తాను ఏ ప్రదేశాన్ని సందర్శించినా.. అక్కడి ప్రాంతాలను, వ్యక్తులను, అక్కడి సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాలను తీసేవాడు. పద్నాలుగేళ్ల దర్పణ్ 2015లో జరిగిన 'రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ కాన్‌ఫ్లిక్ట్, సర్వైవల్ ఫొటోగ్రఫీ' పోటీల్లో ప్రథమ బహుమతి అందుకున్నాడు.

ప్రకృతికి అంకితం ..అంకిత్ కు ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. ఈ ఇష్టాన్ని గ్రహించిన వాళ్ల నాన్న అంకిత 13వ పుట్టినరోజు కానుకగా ఓ కెమెరాను బహుమతిగా ఇచ్చాడు. అతి తక్కువ సమయంలోనే ఫొటోగ్రఫీలో మెలకువలు నేర్చుకున్నాడు. ఆసియా, ఆఫ్రికాల్లోని వన్యప్రాణుల చిత్రాలను తీయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. యూరప్, నార్త్ అమెరికా దేశాల్లోని రమ్యమైన దృశ్యాలను, ప్రకృతి చిత్రాలను తన కెమెరాలో బంధించాడు. అంకిత ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు.

ఫొటోపోటీ ..ట్రావెల్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ (టీపీఓటీవై) పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ పోటీలను ప్రముఖ

## ఒక చిట్టి కప్ప కథ



అనగనగా ఓ చిట్టడవి. ఆ అడవిలో ఒక గుంపుగా కలిసిమెలసి ఉండే ఒక కప్పల గుంపు. ఒక రోజు ఆ కప్పల గుంపంతా ఆ అడవిలో గెంతుతూ గెంతుతూ సరదాగా విహారానికి బయలుదేరాయి.ఆ గుంపులో రెండు చిట్టి కప్పలు ఉన్నాయి. అవి మిగిలిన వాటికంటే మరీ ఉత్సాహంగా గెంతుతూ.. బెక బెకమని వాటి భాషలో కూని రాగాలు తీసుకుంటూ వెళ్తూ ఉన్నాయి. అలా గెంతుతూ గెంతుతూ చూసుకోకుండా ప్రమాదవశాత్తూ ఒక లోతైన గుంటలో ఆ రెండు చిట్టి కప్పలూ పడిపోయాయి. ఇంకేముందీ.. మిగిలిన కప్పల గుంపంతా గుంట చుట్టూ చేరి తొంగి తొంగి లోపలకి చూడసాగాయి. గుంట చాలా లోతుగా ఉండడంవల్ల ఎక్కడో అడుగున ఉన్న చిట్టి కప్పలు కనిపించట్లేదు వీళ్ళకి. అలాగే లోపల చిట్టి కప్పల పరిస్థితి కూడా అలాగే ఉంది. అప్పుడు బయట ఉన్న కప్పలన్నీ తమ అనుభవ పరిజ్ఞానం అంతా ఉపయోగించి పరిస్థితిని బాగా అర్థం చేసుకుని బెక బెక మంటూ సలహాలు చెప్పడం ప్రారంభించాయి."గుంట చాలా లోతుగా ఉంది కాబట్టి.. 'మీరు ఈ గుంట నుంచి బయటపడటం అసాధ్యం" అని చాలా బాధపడిపోతూ తమ జాలినీ సానుభూతినీ ప్రకటించాయి. వాటి మాటల్ని పట్టించుకోకుండా ఆ రెండు చిట్టి కప్పలూ తమ శాయశక్తులా బయటపడడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి.అలా ఒక అరగంటసేపు గడిచిపోయింది. గెంతీ గెంతీ పాపం చిట్టి కప్పలు అలసిపోయాయి. అప్పుడు మళ్లీ బయట నేల మీద ఉన్న కప్పలు తమ నైరాశ్యాన్ని ప్రకటిస్తూ "మీరు వెలుపలికి రాలేరు. ఇంక మీ ప్రాణాల మీద ఆశలు వదులుకోండి" అని సలహా ఇచ్చాయి. ఈ బయటి కప్పల మాటలని ఆలకించిన ఒక చిట్టి కప్ప తన ప్రయత్నాలు వ్యర్థమని తోచి గెంతడం విరమించింది. రెండో కప్ప మాత్రం ఈ బయట కప్పల మాటలని పరిగణించలేదు. గెంతుతూ గెంతుతూ తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే వచ్చింది.బయటి కప్పలు "ఎందుకు అనవసరంగా శ్రమిస్తావు? చచ్చిపోయే ముందు ఈ యాతన కూడా దేనికి? ఈ బాధంతా పడిన తరవాత కూడా చావు ఎలాగూ తప్పదు కాబట్టి.. ఉన్నట్టు ఉండిపోయి ప్రశాంతంగా చనిపోవడం మేలు కదా..!" అని సలహా ఇచ్చాయి.కానీ మరి కొంతసేపు గడిచాక .. అందరూ ఆశ్చర్యపోయేట్టుగా.. గుంటలోని చిట్టి కప్ప మరింత గట్టిగా ఎగిరి గంతేసి గుంట వెలుపల నేల మీదికి వచ్చి పడింది. మిగతా కప్పలన్నీ ఆ చిట్టి కప్ప చుట్టూ చేరి "నీ పాటికి నువ్వలా ఎగురుతూనే ఉన్నవేంటి మా మాటలు వినిపించుకోకుండా..?" అని అడిగాయి ముక్తకంఠంతో. అప్పుడు తెలిసిన కొత్త సంగతేంటంటే.. మన ఈ చిట్టి కప్పకి చెవుడు ఉందని! అందుకే అ గుంటలో ఉన్నంతసేపూ కూడా ఆ బయటి కప్పలు తనని ప్రోత్సహిస్తూ 'మరింత గట్టిగా ప్రయత్నించు' అని చెప్తున్నాయని అనుకున్నదట. వాటికి ఆశాభంగం కలుగజేయకూడదని భావించి, తన శక్తినంతా పుంజుకొని, ఓపికంతా కూడగట్టుకుని ఎగరసాగిందట. చివరకి బయటపడగలిగింది.మరి గుంట లోపలే మరో కప్ప ఉండిపోయింది కదా..! అది ఎక్కువసేపు అలా నీటిలోనే స్తబ్దుగా ఉండడం వల్ల దాని ప్రాణాల మీదకి వచ్చింది. ఈలోపు బయటనుండి అన్నీ కప్పలు బెక బెకమని దానికి హితబోధలు చేసి.. ఉత్సాహపరిచాయి. మొత్తానికి అది కూడా గెంతీ గెంతీ ఎలాగో కొన ప్రాణాలతో చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఏదో బ్రతికి బయటపడింది.పట్టినపట్టు విడరాదనే తత్వం కప్పలకే కాదు మనుషులకు కూడా అవసరమే. సాక్షాత్తూ చెవుడే ఉండక్కరలేదు గానీ, ఏదయినా కార్యం తలపెట్టినప్పుడు ఇతరులు పెట్టే భయాలనూ, సంకోచాలనూ, చెవిన పెట్టకుండా ముందుకి సాగిపోయే ధైర్యముండాలి. అప్పుడు గానీ, విజయలక్ష్మి వరించదు. అంతే కాదు.. ఒక్కరు సాహసంతో చూపిన విజయపు బాట ఆ వెనుకగా ఎంతోమంది జీవితాలకి బాసటగా నిలుస్తుంది కూడా..! అదే ఈ చిట్టి కప్ప మనకి తెలియచెప్పే గొప్ప జీవిత సత్యం..!

## కౌ గర్ల్



గుర్రపు స్వారీ మజానిస్తుంది. గుర్రమెక్కి దాన్ని అలా దౌడు తీయిస్తుంటే ఆ కిక్కే వేరు. కౌ రైడింగ్‌లోనూ అదే కిక్కు ఉందంటూ దూసుకుపోతోంది పద్దెనిమిదేళ్ల సారా సింప్సన్. ఆవుపై ఎక్కి పరుగులెడుతూ అందరికీ భిన్నంగా సాగిపోతోంది ఈ కౌ గర్ల్ ..

బళ్లో పాఠాలు వింటున్నా.. గుళ్లో పూజ చేస్తున్నా.. కొన్ని కలలు వెంటాడుతుంటాయి. ఎప్పుడూ వాటి ధ్యాసే. న్యూజిలాండ్‌కు చెందిన పదకొండేళ్ల చిన్నారి హన్నా సారా సింప్సన్ ఇందుకు మినహాయింపేమీ కాదు. ఆమెకు గుర్రాలన్నా, గుర్రపు స్వారీ చేయడమన్నా ఎంతో ఇష్టం. తన మనసులో మాటను అమ్మనాన్నల ముందుంచింది. 'గుర్రం ధర చాలా ఎక్కువ. అంత డబ్బు మన దగ్గర లేదు' అని తల్లిదండ్రులు సారాకు నచ్చచెప్పారు. స్వారీ చేయాలంటే గుర్రమే కావాలా? వేరే దేనిపై చేయకూడదా? అని తనకు తానే ప్రశ్నించుకుంది సారా. రోజులు గడుస్తున్నాయి కానీ తన కోరిక మాత్రం నెరవేరలేదు. సరదాగా ఓసారి గొర్రెపిల్ల మీద రైడింగ్ చేసి తన ముచ్చట తీర్చుకుంది. అలాగే మరోసారి వాళ్ల ఫామ్‌లో ఉన్న ఆరు నెలల లేగదూడపై స్వారీ చేసింది. చిన్న చిన్న హర్డిల్స్ దాటడమెలా? గోతులు వచ్చినప్పుడు ఎలా నడపాలి? వంటివి నేర్పిస్తూ సారాకు ఆమె అన్న టిమ్ ప్రోత్సాహం అందించాడు. ఇక సారాకు తిరుగులేకుండా పోయింది. గుర్రంలా ఆవును పరుగులు పెట్టించింది. ఎత్తుల్లోంచి దూకించింది. సారా తన ఆవుకు 'లైలాక్' అని పేరు పెట్టుకుంది. ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్‌గా మారిపోయారు. ఏడు సంవత్సరాల నుంచి వారి అనుబంధం కొనసాగుతోంది. ప్రస్తుతం సారా వయసు పద్దెనిమిది. లైలాక్‌కు ఆరేళ్లు.

ఇష్టం... 'లైలాక్‌కు గుట్టలు ఎక్కడం, లోయల్లోకి దిగడం ఇష్టం ఉండదు. పచ్చిక బయళ్లలో ప్రయాణాన్ని బాగా ఆస్వాదిస్తుంది. నీళ్లలో ఈతకొట్టడాన్ని, జంప్ చేయడాన్ని ఎంజాయ్ చేస్తుంది. గుర్రపు స్వారీతో పోల్చుకుంటే కౌ రైడింగ్ చాలా బాగుంటుంది. అలా అని గుర్రంలా వేగంగా పరుగెత్తాలని అనుకోను. లైలాక్‌కు ఇబ్బందిగా కలిగించకుండా నెమ్మదిగా రైడ్ చేస్తాను. లైలాక్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో అకౌంట్ ప్రారంభించాను. మేం కలిసి వెళ్లిన ప్రదేశాలతో పాటు, లైలాక్‌పై రైడ్ చేస్తున్న ఫొటోలను అందులో ఉంచాను. మా ఊరు 'ఇన్వర్‌కార్గిల్ ఒక్కసారిగా పాపులర్ అయింది. ఎంతోమంది నా రైడ్ చూడటానికి ఇక్కడకు వస్తున్నారు' అని అంటోంది సారా.

గుర్రం వచ్చినా.. రెండేళ్ల క్రితం సారా గుర్రాన్ని కొనుక్కుంది. దానికి 'సమ్మి' అని పేరు పెట్టుకుంది. కానీ ఇప్పటికీ లైలాక్‌పై రైడ్‌కు వెళ్లడానికే ఇష్టపడుతుంది. సారా కుటుంబానికి ఉన్న డైరీ ఫామ్‌లో చాలా ఆవులున్నాయి. కానీ లైలాక్ 'సో స్పెషల్' అని చెబుతోంది సారా.లైలాక్ దాదాపు నాలుగున్నర అడుగుల ఎత్తున్న

## దారి కనుక్కోండి



## రంగులు వేయండి



# వేలాది ఓట్ల గల్లంతుపై నిరసన

మెదక్: ఓటు వేద్దామని వచ్చిన పలువురికి ఓటు లేదని చెప్పడంతో వారంతా నిరాశగా వెనుదిరిగారు. మెదక్ పట్టణంలో ఐదు వేల వరకు ఓట్లు గల్లంతు అయినట్లు తేలడంతో గందరగోళం నెలకొంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్‌లో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు నిరాశ చెందారు. ఇది మెదక్‌లోని అంబేడ్కర్ కాలనివాసులతో ప్రారంభమైంది. ఈ ఒక్క కాలనీలోనే 192 మంది ఓట్లు లేకపోవడంతో పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని ప్రశ్నించగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన కాలనీవాసులు నిరసనకు దిగడంతో గొడవ పెద్దదైంది. విషయం తెలుసుకుని పోలీసులు అక్కడికి చేరుకోగా.. అధికారులు కావాలనే మా ఓట్లు తొలగించారని, ఓటు లేకపోతే చనిపోయినట్లే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా ఓటు వేసేలా చూడాలని ప్రాధేయపడ్డారు. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని అన్నారు. చనిపోయిన వారి పేర్లు ఉండగా బతికున్న వారి పేర్లు తొలగించారని, కుటుంబంలో ఐదుగురు ఉంటే ఇద్దరి పేర్లు ఉండగా ముగ్గురివి తొలగించారని అన్నారు. దీంతో ఎస్ఐ పూలబాయి వారికి నచ్చజెప్పి శాంతింపచేశారు.

లి పట్టణంలోని 17వ వార్డులో 150 మంది, 9వ వార్డులో 400 మంది తమ పేర్లు ఓటరు జాబితాల్లో లేవని నిరసనకు దిగారు. ఇలా మెదక్ పట్టణంలో దాదాపు 5 వేల వరకు ఓట్లు గల్లంతు అయినట్లు తేలింది. పోలింగ్ శాతం పెంపునకు ఎన్నికల సంఘం క ృషి చేస్తుంటే స్థానిక అధికారుల కారణంగా తాము ఓటు వేసే అవకాశం కోల్పోయామని వారు వాపోయారు.

తూప్రాన్, న్యూస్‌టుడే: గతంలో ఎప్పుడు లేని విధంగా ఈసారి ఎన్నికల్లో చాలా మంది ఓట్లు గల్లంతయ్యాయి. ఉమ్మడి తూప్రాన్ మండలంలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ప్రజలకు కేంద్రాల్లో చేదు అనుభవం ఎదురైంది. శుక్రవారం తూప్రాన్‌లో ఓటు వేసేందుకు కేంద్రాలకు వెళ్లగా జాబితాలో వారి పేర్లు లేకపోవడంతో తీవ్ర నిరాశ చెందారు. తూప్రాన్ బుడగజంగాల కాలనీ, ఎస్సీ కాలనీ, ఇతర కాలనీలకు చెందిన ఓటర్ల పేర్లు కనిపించలేదు. అల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 60మంది ఓట్లు గల్లంతయ్యాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇస్లాంపూర్, గుండ్రెడ్డిపల్లి, కిష్టాపూర్, వెంకటాయపల్లి, పలు గ్రామాల్లోని ప్రజల ఓట్లు జాబితాలో లేకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నిరాశతో తిరుగుముఖం పట్టారు. గతంలో చాలాసార్లు ఇదే ప్రాంతం నుంచి ఓటేశామని ఇప్పుడు ఎందుకు తమ పేర్లు లేవని అధికారులను ప్రశ్నించారు. వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినవారు ఓటు వినియోగించుకునేందుకు స్వగ్రామానికి వచ్చామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కొన్ని చోట్ల మృతిచెందిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించకపోగా, నూతనంగా దరఖాస్తు చేసుకున్న ఓట్లు రాకపోవడం గమనార్హం.

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: సుదూర ప్రాంతాల నుంచి విలువైన ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన అనేకమంది ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశ నిస్పృహ చెందారు. పలుచోట్ల ఓటరు జాబితాలో పేర్లు లేక ఆందోళన చెందారు. చిన్నశంకరంపేటలో 300 మందికి పైగా పేర్లు జాబితాలో కనిపించక పోవడంతో పోలింగ్ కేంద్రం వద్ద నిరసనకు దిగారు. ఇతరులను సైతం ఓటు వేయకుండా అడ్డుకోడానికి ప్రయత్నించారు. దీంతో పోలింగ్ కేంద్రం వద్ద గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి నివారించారు. జాబితాల్లో పేర్లులేని వారిని పోలింగ్ కేంద్రం నుంచి దూరం పంపించేందుకు ప్రయత్నించగా వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బతికున్నా ఓటరు జాబితాలో తమపేర్లు తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై శాపనార్థాలు పెట్టారు. ఎస్సై ప్రకాష్‌గౌడ్ వారిని శాంతపర్చడంతో ఆందోళనకారులు వెనుదిరిగారు. కొందరి పేర్లు రెండు నుంచి ఐదుసార్లు పట్టణంలోని ఓటరు జాబితాలో నమోదు అయి ఉండటం విశేషం. గజగట్లపల్లిలో 20 మందికి పైగా బతికున్న వారిని మృతి చెందినట్లు జాబితాలో నమోదు చేశారు. మరో 30 మంది స్థానికుల ఓటు నమోదు కాలేదు. మండలంలోని పలు గ్రామాల్లో ఓటరు జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో పలువురి ఓట్లు గల్లంతు కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓట్లు వేయడానికి ఆయా పోలింగ్ బూత్‌లకు వచ్చిన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోవడంతో అవాక్కయ్యారు. రామాయంపేట మాజీ ఎమ్మెల్యే అంతిరెడ్డిగారి విఠల్‌రెడ్డి శుక్రవారం ఓటు వేయడానికి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి, కోడలు పల్లవిరెడ్డితో కలిసి స్వగ్రామమైన మాసాయిపేట వచ్చారు. ఓటరు చీటీ తీసుకోవడానికి వెళ్లగా జాబితాలో ఆయన పేరు తప్ప కొడుకు, కోడలు పేర్లు లేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరిగారు. దామరంచ గ్రామానికి చెందిన పలువురి పేర్లు కుకునూర్ గ్రామ ఓటర్ల జాబితాలో ప్రత్యక్షమయ్యాయి. శేరిల, వెల్దుర్తి గ్రామాల ఓటర్ల పేర్లు పెద్దాపూర్ ఓటర్ల జాబితాలో చేరాయి. వెల్దుర్తి గ్రామానికి చెందిన తెరాస నాయకుడు హనుమాద్రి అంజాగౌడ్ కుటుంబ సభ్యులకు చెందిన నలుగురి పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయి. ఇలా మండల వ్యాప్తంగా వందకుపైగా ఓటర్ల పేర్లు గల్లంతు అయ్యాయి.

సోమక్కపేట (చిలప్‌చెడ్), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సోమక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గంగిరెద్దులగూడ, రహీంగూడ, బంట్టుతాండా, సామ్లతాండకు చెందిన దాదాపు 130 మంది ఓట్లు గల్లంతయ్యాయి. ఓటు వేద్దామని పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారు ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు.

శివ్వంపేట: మండలంలో పలు గ్రామాల్లో కొందరి ఓట్లు గల్లంతయ్యాయి. శివ్వంపేటలో వృద్ధురాలు పూలపల్లి లక్ష్మి పేరు ఓటరు జాబితాలో లేకపోవడంతో పలుమార్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి వెనుదిరిగింది. తిమ్మాపూర్ గ్రామంలో చాకలి బంగారయ్యకు సైతం ఇదే పరిస్థితి ఎదురు కావడం గమనార్హం.

## తాగిన మైకంలో వ్యక్తిపై బీర్‌బాటిల్‌తో దాడి



హైదరాబాద్: అంబర్‌పేట్ చే నెంబర్‌లో ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. షాహీద్ అనే వ్యక్తిపై బీరు సీసాతో దాడి చేశారు. మద్యం మత్తులో షాహీద్ అనే వ్యక్తిపై బీర్‌బాటిల్‌తో మరో వ్యక్తి దాడి చేసినట్లు తెలిసింది. షాహీద్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొడుకును కత్తితో పొడిచిన తండ్రి తాగిన మైకంలో దారుణం

అడ్డగూడూరు(యాదాద్రి భువనగిరి): జిల్లాలోని అడ్డగూడూరు మండల కేంద్రంలో తాగిన మైకంలో కన్న కొడుకునే తండ్రి కత్తితో పొడిచిన ఘటన జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తుప్పతి ఉప్పలయ్య మద్యం తాగి శుక్ర వారం రాత్రి ఇంటికి వచ్చాడు. ఎందుకు అలా తాగుతున్నాడని కుమారుడు ఉదయ్ అడిగాడు. దీంతో ఆవేశానికి గురైన ఉప్పలయ్య తన కుమారుడి కత్తితో కడుపులో పొడిచాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఉదయ్‌కి ప్రాథమిక చికిత్స చేయించి, తిరుమలగిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## 'నా చుట్టూ ఉన్న వారే వెన్నుపోటు పొడిచినా.. గెలుపు ఖాయం'

### వర్ధన్నపేట టీజేఎస్ అభ్యర్థి డాక్టర్ పగిడపాటి దేవయ్య

వర్ధన్నపేట(వరంగల్ రూరల్): నా చుట్టూ ఉన్న వారే నన్ను వెన్నుపోటూ పొడిచినా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం ఖాయమని టీజేఎస్ అభ్యర్థి పగిడపాటి దేవయ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాలను ఆయన సందర్శించి ప్రజాకూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి అక్రమాలు, కుటుంబ పాలన గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చే యక పోవడం తదితర అంశాలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. తాను నిస్వార్థంగా ప్రస్తుతం పనిచేస్తుండడంతోపాటు తాను జీవితకాలంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

ఇంచర్ల(ములుగు రూరల్): చేపల వేటకు వెళ్లి మత్స్యకార్మికుడు బయ్య కొంరయ్య(55)మృతి చెందిన సంఘటన ఇంచర్లలో శుక్రవారం చోటు చేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంరయ్య శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. ఓటు వేసేందుకు సైతం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి చూడగా గట్టుపై చెప్పులు, దుస్తులు కనిపించాయి. అనుమానంతో చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైంది.

## బాధలోనూ బాధ్యత మరవని తనయులు

కమలాపూర్: పుట్టెడు దుఃఖంలోనూ వారు బాధ్యతను మరవలేదు. తల్లి భౌతికంగా తమ మధ్య లేకున్నా ఆమె నేత్రాలు సజీవంగా ఉండాలని భావించుకుని గురువారం నేత్రదానం చేశారు. అలాగే శుక్రవారం తల్లి మృతదేహం ఇంటి వద్ద ఉండగానే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువుపట్టుగా నిలిచే ఎన్నికల ప్రక్రియలో భాగమైన ఓటు హక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచారు. అందరిని ఆలోచింపజేసే ఈ సంఘటన వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం గూడూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జక్కు రాజేశ్వరి (85) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల అంగీకారంతో అదే రోజు రాత్రి నేత్రదానం చేశారు. రాజేశ్వరి నాలుగో కూతురు రావడం ఆలస్యం కావడంతో అంత్యక్రియలు శుక్రవారం సాయంత్రం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. తల్లి మృతిదేహం ఇంట్లోనే ఉన్నా శుక్రవారం ఎన్నికల్లో రాజేశ్వరి కుమారులు జక్కు మనోహరస్వామి, సంపత్, రాజులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారి స్ఫూర్తి ఓటర్లను ఆలోచింపజేసింది.

## రాజయ్య గెలుపు ఏక పక్షమే

లింగాలఘనపురం: మండలంలో పోలింగ్ సరళి, నియోజకవర్గంలో రాజయ్య గెలుపు ఏకపక్షమేనని తెరాస మండల నాయకులు ఉద్ఘాటించారు. లింగాలఘనపురంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలాధ్యక్షుడు నాగేందర్, సమన్వయకర్తలు నాగరాజు, భాస్కర్‌రెడ్డి, రాజు మాట్లాడుతూ.. కేవలం మండలంలోనే తెరాసకు 5 వేల ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు. 40 వేల మెజార్టీతో రాజయ్య గెలుస్తారని పేర్కొన్నారు. శ్రీనివాస్, చంద్రయ్య, యాదగిరి, భాగ్యమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి ఈవీఎంల తరలింపు

కాగజ్‌నగర్: ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను పోలీసుల భద్రత నడుమ కుమురంభీం జిల్లా ఆసిఫాబాద్‌కు తరలించారు. ఈ నెల 11న ఆసిఫాబాద్‌లోనే సిర్పూర్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో భద్రపర్చిన సిర్పూర్ నియోజకవర్గానికి సంబంధించిన 256 పోలింగ్ కేంద్రాల ఈవీఎం, వీవీప్యాట్‌లను ప్రత్యేక వాహనాల్లో జిల్లా కేంద్రానికి తరలించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి శివకుమార్ ఈవీఎంల తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

## మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం

దహెగాం: మండలంలోని బీబ్రా గ్రామానికి చెందిన మతిస్తిమితం లేని మహిళపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచారం చేసినట్లు కాగజ్‌నగర్ గ్రామీణ సీఐ వెంకటేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మతిస్తిమితం లేని మహిళ బుధవారం గ్రామంలోని ఇంటి పశువులను గ్రామ బయటికి తరలించి గ్రామంలోకి రాగా రత్నం ఇస్తారి అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం ఎక్కించుకుని గ్రామ సమీపంలోని పంట చేలలోకి తీసుకువెళ్లి అత్యాచారనికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఆ యువతి జరిగిన విషయాన్ని తెలపడంతో బాధితురాలి తల్లి రాంటెంకి తులసీబాయి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## ఓట్ల గల్లంతుపై ఓటర్ల నిరసన

ఉట్నూరు: తమ ఓటును వినియోగించుకోడానికి హుషారుగా ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఉట్నూరు మండల కేంద్రంతోపాటు పెర్కగూడ, ఎందా, కుమ్మరితాండ గ్రామాలకు చెందిన ఓటర్లకు చుక్కెదురైంది. మండలంలో సుమారు వెయ్యికి పైగా ఓట్లు గల్లంతయ్యాయి. గతంలో తాము ఓటు హక్కును వినియోగించుకున్నామని అదే నమ్మకంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చేసరికి ఓటర్ల జాబితాలో తమ పేరు లేకపోవడంతో ఆగ్రహించిన ఓటర్లు అధికారుల తీరుకు నిరసనగా పెర్కగూడ గ్రామంలోని రహదారిపై రాస్తారోకో నిర్వహించిన తమ నిరసన తెలిపారు.

# పర్యాటకానికి మారుపేరు పాలమూరు



ఒకప్పుడు వలసకూలీల జిల్లాగా పేరున్న మహబూబ్‌నగర్ జిల్లా నేడు పర్యాటక శోభను తరించుకుంటున్నది. పూర్వపు జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రితోపాటు మయూరి పార్కు, సలేశ్వరం, మల్లెలతీర్థం, గద్వా ల, ఆలంపూర్, కోయిల్‌సాగర్, జూరాల ఇలా అనేక ప్రాంతాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. జిల్లాను గద్వాల జోగులాంబ, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలుగా విభజించిన తరువాత హైదరాబాద్ నుంచి జిల్లాకు పర్యాటకులను ఆకర్షించేందుకు టూరిజం శాఖ ప్రత్యేక ప్యాకేజీని సిద్ధం చేస్తున్నది. పర్యాటకానికి పట్టుగొమ్మగా విలసిల్లుతున్న పూర్వ పాలమూరు జిల్లాలో విహరిద్దాం రండి.

**పిల్లలమర్రి మహావృక్షం**

సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన మర్రి వృక్షం జిల్లా కేంద్రంలో ప్రధాన పర్యాటక ప్రాంతం. మర్రికి పిల్లలు అంకురించడంతో ఇది పిల్లల మర్రిగా మారింది. పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ మర్రి నీడలో దర్జాగా వెయ్యిమంది కూర్చోవచ్చు. ఈ మహావృక్షం మూడెకరాల విస్తీర్ణంలో వ్యాపించింది. వందల సంవత్సరాల నుంచి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని నిలబడి ఇది మహావృక్షమైంది. ఈ చెట్టు ప్రధాన కాండం ఎక్కడుందో చెప్పడం కష్టం. ఇక్కడొక జంతు ప్రదర్శనశాల, మ్యూజియం, ఆక్వేరియం ఉన్నాయి. వర్షాకాలంలో అయితే చక్కగా బోటు షికారూ చేయవచ్చు.

**మయూరి పార్క్**

జిల్లాకు మయూరి కొత్త శోభను తెచ్చింది. మయూరి పార్కు అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్నది. మహబూబ్‌నగర్, జాదుచెర్ల రహదారి మధ్య అప్పన్నపల్లి శివారులో 200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ మయూరి పార్క్‌లో యువతను ఆకర్షించేందుకు అడ్వెంచర్‌జోన్‌ను ఏర్పాటు చేశారు. ఛత్తీస్‌గఢ్ నిపుణుల సహకారంతో రాష్ట్రంలోనే మొదటిసారిగా జిప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. 25 అడుగుల ఎత్తులో 150 మీటర్ల దూరం గాలిలో తేలుతూ జిప్‌లైన్‌పై వెళ్లటం మరిచిపోలేని ఓ అనుభూతి. నిపుణుల సాయంతో స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి వారి ఆధ్వర్యంలో జాగ్రత్తలు తీసుకుంటూ జిప్‌లైన్‌ను నిర్వహిస్తున్నారు. అడ్వెంచర్ జోన్‌లో రెండోది జిప్ సైకిల్. 40 అడుగుల ఎత్తులో 300 మీటర్ల దూరం తీగలపై సైకిల్ తొక్కటం అనేది ఓ సవాల్ లాంటిదే. నిపుణుల పర్యవేక్షణలో జరిగే జిప్ సైక్లింగ్ నడిపే వాళ్లకే కాదు చూసే వాళ్లకు కూడా ఒక థ్రిల్లింగే.

**అద్భుత క్షేత్రం సలేశ్వరం**

సామాన్యులు సలేశ్వరమని పిలుచుకునే ఈ శివ క్షేత్రం మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల అడవిలో ఉంది. మన్ననూరుకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవిలోని ఒక లోయలో ఉంది. ప్రతీ ఏడాది చైత్ర పున్నమినాడు ఈ క్షేత్రానికి భక్తులు వేలసంఖ్యలో తరలివస్తా రు. పున్నమి నాటి రాత్రి అడవిలో వేలాది భక్తులు లోయలోకి దిగి స్వామిని దర్శించుకుంటారు. ఈ శివాలయం ఎదురుగా దాదాపు మూడువందల అడుగుల ఎత్తు రాతికొండ పై నుంచి జలపాతం పరవళ్లు తొక్కుతూ దూకుతుంటుంది. ఈ దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టు కుంటుంది. ఒకే ఒక మనిషి నడిచేంత బాటతో కూడిన లోయ అడుగుభాగానికి చేరుకోవడం నిజంగా సాహసమే!

**ఆలంపూర్ జోగులాంబ**

అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటి మహబూబ్ నగర్ జిల్లాలోని ఆలంపూర్ జోగులాంబ. రాయలసీమ ముఖద్వారం కర్నూలుకు సమీపంలో, మహబూబ్ నగర్ జిల్లా శివారులో నెలవై ఉంది ఆలంపూర్ పట్టణం. ఆలయాల నగరంగా ప్రఖ్యాతి గాంచిన ఆలంపూర్ పట్టణసిగలో మణిమకుటమై వెలసింది ఇక్కడి జోగులాంబ ఆలయం. పరమ పవిత్ర అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా, పావన తుంగభద్రా నది తీరాన, ఇక్కడ అమ్మవారు జోగులాంబగా వెలిసి భక్తులపై తన కరుణాకటాక్షాలను చూపుతున్నది. ఆలంపూర్ జోగులాంబ ఆలయ దర్శనం, భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని మిగుల్చుతుంది. ఆలయ పురాతన నిర్మాణ శైలి భక్తులను కట్టిపడేస్తుంది. క్రీస్తు శకం 6వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని చాళుక్యరాజులు నిర్మించారు. అత్యద్భుతమైన గోపురాలు, వాటిపై ఉన్న శిల్పకళ, స్తంభాలు అప్పటి నిర్మాణశైలికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి.

**మల్లెల తీర్థం**

ఇది ఒక జలపాతం. శ్రీశైలం పట్టణానికి ఇది సుమారు 50 కి. మీ. ల దూరంలో ఉంటుంది. ఈ నీరు ఎంతో పవిత్రమైందని భావించటంతో భక్తులు ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో వచ్చి స్నానాలు చేస్తారు. ఈ జలపాతం దట్టమైన అడవుల మధ్యన ఉన్నప్పటికీ రోడ్ మార్గంలో తేలికగా ప్రయాణించవచ్చు. వర్షాకాలంలో మాత్రం రోడ్ సరిగ్గా వుండదు. ఈ మల్లెల తీర్థంలో స్నానాలు చేస్తే పాపాలు పోతాయని భావించటంతో ఇది ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

**కోయిల్‌సాగర్ ప్రాజెక్టు**

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలోని మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులలో ఒకటి. జిల్లాలో ప్రవహించే పెద్దవాగుపై దేవరకద్ర మండలంలోని బొల్లారం గ్రామం దగ్గర ఈ ప్రాజెక్టును నిర్మించారు. జిల్లాలోని దేవరకద్ర, ధన్వాడ, చిన్నచింతకుంట మండలాలలోని 12 వేల ఎకరాల సాగు భూమికి నీటిని అందించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. దీని నీటి నిల్వ సామర్థ్యం 2.276టీఎంసీలు. 1945లో నిజాం కాలంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైంది. రెండు కొండల మధ్య నిర్మితమైన ఈ ప్రాజెక్టు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నది.

**గద్వాల కోట**

గద్వాల కోట మహబూబ్‌నగర్ జిల్లాలోని కోటలన్నింటిలోకి ప్రసిద్ధిచెందింది. ఇది గద్వాల పట్టణం నడి బొడ్డున ఉంది. ఈ కోటను రాజా పెద్ద సోమభూపాలుడు క్రీ.శ.1662లో నిర్మించాడు. ఇతనికే నల్ల సోమనాద్రి అని పేరు. ఇదే కోటలో చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలయ గోడలపై ఉన్న శిల్పకళ, దేవాలయం ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి. కోట లోపల ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి.

**ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు**

జిల్లాలోని ప్రముఖ ప్రాజెక్టులలో జూరాల ప్రాజెక్టు ఒకటి. కృష్ణానది తెలంగాణలో ప్రవేశించిన తరువాత ఈ నదిపై ఉన్న మొదటి ప్రాజెక్టు ఇదే. ఇది బహుళార్థక సాధక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 9.68టీఎంసీలు. గద్వాలకు 16 కిలోమీటర్ల దూరంలో ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామం దగ్గర ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఆత్మకూరు నుంచి గద్వాల వెళ్లే రోడ్డు మార్గంలో ఆత్మకూరు పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు ఉంది.

**జటప్రోలు (కొల్లాపూరు) సంస్థానం**

మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది తీరాన వెలిసిన ఒక అత్యంత ప్రాచీనమైన చారిత్రక సంస్థానమిది. ఈ సంస్థానాధీశులు కొల్లాపూరును రాజధానిగా చేసుకొని పరిపాలించడం వల్ల ఈ సంస్థానాన్ని కొల్లాపూరు సంస్థానమని కూడా వ్యవహరిస్తారు. ఇది కృష్ణానది ఒడ్డున నల్లమల అటవీ ప్రాంతంలో విస్తరించి ఉండేది. 1500 సంవత్సరాల నాటి అనేక పురాతన దేవాలయాలను నేటికీ ఇక్కడ చూడవచ్చు. సోమశిల దేవాలయం ఈ సంస్థానానికే చెందింది.

**వనపర్తి సంస్థానం**

ఈ సంస్థానము మహబూబ్‌నగర్ జిల్లా లో నైరుతి దిక్కున ఉంది. ఈ సంస్థానంలోని 124 గ్రామాలు మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, అమ్రాబాద్ తాలూకాలలో విస్తరించి ఉన్నాయి. ఈ సంస్థానం 450 చ.కి.మీ.లలో విస్తరించింది.









# అందరికీ కృతజ్ఞతలు..!

❖మరోసారి నన్ను ఆశీర్వదించారని భావిస్తున్నాను

❖రబోయేది తెరాస ప్రభుత్వమే..

❖మానుకోటకు మిగిలిన అభివృద్ధిని పూర్తి చేస్తా..

❖పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించినవారిని క్షమించేది లేదు

❖కేసీఆర్ కాళ్లు పట్టుకోనైనా సరే మాజీ ఎమ్మెల్యే కవితకు సముచిత స్థానాన్ని కల్పిస్తాను



మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 8 (ప్రజా పాలన): మహబూబాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ఎక్జిట్ పోల్స్ ఆధారంగా తెరాస అభ్యర్థి విజయం ఖాయమైందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తెరాస కు ఓటు వేసి మరోమారు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తమ ఆకాంక్షను బలంగా తెలియజేశారని మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత తెలిపారు. శనివారంనాడు తెరాస పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె పై విధంగా స్పందించారు. అనంతరం మానుకోట తెరాస అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మరోమారు తనకు అవకాశం ఇచ్చిన తెరాస అధినేత కేసీఆర్ కు, మళ్ళీ తనను దీవించిన మానుకోట ప్రజానీకనికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని, తన గెలుపుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మాలోతు కవితకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, పార్టీ అధినేత కేసీఆర్ కాళ్ళు పట్టుకోనైనా సరే కవితకు సముచిత స్థానం కల్పించడం కోసం కృషి చేస్తానని, తన గెలుపు లొసం కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, మానుకోటకు మిగిలిపోయిన అభివృద్ధి ని పూర్తి చేస్తానని అన్నారు. తనకు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన కొందరు నాయకులను పార్టీలో కొనసాగనివ్వనని, వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తానని అన్నారు. తెరాస పార్టీ 72, 81, 90 స్థానాల సంఖ్యలో ఏదైనా సంఖ్యతో నమోదు అవుతుందని జోస్యం చెప్పారు. లగడపాటి సర్వే ఒక బూటకపు సర్వే అని తెలుపారు. జర్నలిస్ట్ లకు డబల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చూపిస్తానని అన్నారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాలోతు కవితతోపాటు మండల, గ్రామాల తెరాస నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జాతీయ మీడియా వర్సెస్ ఆక్టోపస్

హైదరాబాద్ (ప్రజాపాలన):తెలంగాణ ఎన్నికల ఫలితాల అంచనాల్లో ఊహించని ట్విస్ట్. జాతీయ ఛానళ్లు దాదాపుగా అన్నీ టిఆర్‌యస్ కు అనుకూల తీర్పు వస్తుంని అంచనా వేస్తే..ఆంధ్రా ఆక్టోపస్ లగడపాటి మాత్రం తన రూటే సరపేటు అని చెప్పారు. తెలంగాణ లో జరి గిన ఎన్నికల్లో మహా కూటమి ఆధిక్యత సాధిస్తుందని విశ్లేషించారు. జాతీయ ఛానళ్ల సర్వేలన్నీ తమకు అనుకూలంగా ఉం డటంతో టిఆర్‌యస్ శ్రేణులు ఆనందంలో ఉండగా..ఒక్క సారి లగడపాటి సర్వే వారికి షాక్ ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల ఫలితాల పై తెలంగాణాలోనే కాదు..ఏపిలో నూ ఆసక్తి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఫలితాల పై జాతీయ మీడి యా వర్సెస్ ఆంధ్రా ఆక్టోపస్‌గా పరిస్థితి మారింది. దీంతో..11న ఫలితాలు రాజకీయ పార్టీలకే కాదు..లగడపాటికి అగ్నిపరీక్ష గా మారింది. మరి..జాతీయ చానళు ..ఆక్టోపస్‌గా మారిన ఫలితాల్లో ఏది నిజం... అవన్నీ ఒక గట్టున...లగడపాటి రూట్ సపరేటు.. తెలంగాణ ఎన్నికల పోలింగ్ మరి కాసేపట్లో ముగుస్తుందనగా కెటిఆర్ ఓ నోట్ విడుదల చేసారు. తాము ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజార్టీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు. ఇక, పోలింగ్ ముగిసిన వెంటనే ట్వీట్ ద్వారా తాము తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని...దాదాపు వంద సీట్లలో గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. ఇదే సమ యంలో పిసిసి అధ్యక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి సైతం తమ కూటిమి 80 –85 సీట్లు గెలుస్తున్నామన ధీమాగా చెప్పుకొచ్చారు. మరోవైపు రేవంత్ రెడ్డి తన సహజ శైలిలో ఫలితాల పై విశ్లేషణ చేసారు. కెసిఆర్ పై ఫైర్ అయ్యారు. ఇక, తెలంగాణ ఎన్నిక లు ముగుస్తూనే జాతీయ ఛానళ్లు తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను వరుసగా ప్రకటించాయి. అందులో న్యూస్ ఎక్స్ మినహా అన్నీ టిఆర్‌యస్ కు స్పష్టమైన మెజార్టీ వస్తుందని తేల్చాయి. ఆ అంచనాలతో అందరూ ఇక, తెలంగాణ లో టిఆర్‌యస్ గెలుపు ఖాయమనే అంచనాకు వచ్చేసారు. కానీ,అక్కడ ట్విస్ట్. ఎన్నికల ఫలితాల అంచనాల్లో పేరున్న లగడపాటి తన సర్వేతో ముందుకొచ్చారు. తెలంగాణ లో మహా కూటమి అధికారంలోకి వస్తుందని తేల్చేసారు. అయితే, హోరా హోరీగా సాగిన పోరులో పది సీట్లు ప్లస్ ఆర్ మైనస్‌గా పేర్కొన్నారు. పరోక్షంగా హంగ్ కు ఛాన్స్ అని సంకేతాలిచ్చారు... జాతీయ ఛానళ్లన్నీతప్పేనా..లగడపాటి వాదన ఏంటి.. తెలంగాణ ఎన్నికల ఫలితాల పై నాలుగు రోజుల క్రితమే లగడపాటి తన అంచనాలను చెప్పీ చెప్పక అన్నట్లుగా బయట పెట్టేసారు. గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం పెరిగితే....ప్రజా కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పారు. దీనికి కట్టుబడి పోలింగ్ శాతం పై లగడపాటి ఆధారపడి ఫలితం ఇచ్చినట్లుగా టిఆర్‌యస్ అంచనా వేస్తోంది.

# ముందస్తు ఎన్నికల్లో కేసీఆర్ గెలిచి చరిత్ర తిరగరాస్తారా...?



హైదరాబాద్ (ప్రజాపాలన):తెలంగాణలో ఎన్నికలు ముగిశాయి. ఇక ఎగ్జిట్ పోల్స్ కూడా వచ్చాయి. ఇక జాతీయ సర్వేలన్నీ గులాబీ పార్టీకే జై కొట్టగా... ఒక్క ఆంధ్రాఆక్టోపస్ లగడపాటి సర్వేలు మాత్రం టీఆర్ఎస్‌కు షాకింగ్ ఫలితాలను ఇచ్చాయి. ఇక ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన ఏ ప్రభుత్వం తిరిగి అధికారం చేపట్టలేదు. ఉమ్మడి రాష్ట్రం నుంచి వేరుపడిన తెలంగాణలో కూడా తన ప్రభుత్వాన్ని 9 నెలలకు ముందే రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు గులాబీ బాస్ కేసీఆర్. కేసీఆర్ కంటే ముందు కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్టీఆర్, చంద్రబాబులు కూడా తమ ప్రభుత్వాలను రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లి బొక్క బోర్లా పడ్డారు. ఇక ముందస్తు ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్ చరిత్ర తిరగ రాస్తారా...? ఉమ్మడి ఏపీలో అధికార పార్టీని ముంచిన ముందస్తు ఎన్నికలు తెలంగాణలో ఓట్ల పండగ ముగిసింది. ఇటు అధికార టీఆర్ఎస్, ప్రజాకూటమిల మధ్య పోరు నువ్వా నేనా అన్నట్లుగా ఉన్నింది. ఎగ్జిట్ పోల్స్ రానే వచ్చాయి. అయితే జాతీయా సర్వేలు కేసీఆర్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పాయి. మరోవైపు లగడపాటి సర్వేలు మాత్రం గులాబీ నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ముందస్తు ఎన్నికలకు వెళ్లిన ఏ పార్టీ కూడా తిరిగి అధికారంలోకి రాలేదని.... కేసీఆర్ పరిస్థితి కూడా అలాగే అయ్యే పరిస్థితి ఉందనే వాదన లేదా చర్చ రాష్ట్రంలో జరుగుతోంది. చరిత్ర కూడా ఇదే చెబుతోంది. అంతేకాదు గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే వాదన కూడా వినిపిస్తోంది. లగడపాటి ప్రకారం చూస్తే గజ్వేల్‌లో కేసీఆర్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాడని ఆయన అక్కడ ఓటమిపాలయ్యే పరిస్థితి ఉందని జోస్యం చెప్పారు. మరి అదే జరిగితే లెక్క ప్రకారం గజ్వేల్‌లో టీఆర్ఎస్ గెలవదు కనుక... ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉండదు. ముందస్తు ఎన్నికల్లో పరాభవం పొందిన కోట్ల, ఎన్టీఆర్, చంద్రబాబు ఇక చరిత్ర చూస్తే.... నాడు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు... ఆయన చరిష్మా ముందు... నాడు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి 1983 అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. వాస్తవానికి ఆ ఎన్నికలు అదే ఏడాది ఆగష్టులో జరగాల్సి ఉండగా... జనవరిలోనే ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. అయితే ఎన్టీఆర్ హవా ముందు నిలవలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టకుంది. ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ 202 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేసింది. 1984లో తెలుగుదేశం పార్టీలో చోటు చేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలు నాదెండ్ల భాస్కర్ రావు ఎపిసోడ్‌తో ఎన్టీఆర్ అసెంబ్లీని రద్దు చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లి మరోసారి విజయం సాధించారు. అయితే దీన్ని వేరుగా చూడాల్సిన అంశం. ముందుస్తుకెళ్లిన చంద్రబాబుకు దక్కని సింపథీ 1990 మార్చిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా ఎన్టీఆర్ నాలుగు నెలలముందే ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ఈసారి పరాభవాన్ని మూటగట్టుకున్నారు ఎన్టీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇక 2003లో చంద్రబాబు వంతు వచ్చింది. అలిపిరిలో ఆయనపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పటికే చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రజల్లో వచ్చింది. అయితే అలిపిరి దాడి ఘటన తర్వాత చంద్రబాబు సానుభూతి పవనాలు వీస్తాయని భావించి అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లారు. అయితే చంద్రబాబు అంచనాలు తప్పాయి. వైయస్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీని సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చిన్న పెద్ద అన్ని రకాల మీ వైద్య ఖర్చులను కవర్ చేయండి ఇప్పుడు మీ క్రెడిట్ స్కోర్ ను ఫ్రీగా తెలుసుకోండి.ఇప్పుడే సైన్ అప్ చేయండి లోన్ అప్రూవల్‌లో క్రెడిట్ స్కోర్ గేమ్ చేంజర్ కావొచ్చు. చెక్ చేసుకోండి. కేసీఆర్ చరిత్ర తిరగరాస్తారా....లేదా అందరిలో ఒకరిగా మిగిలిపోతారా..? ఇప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ఐదేళ్ల పాటు ఉండాల్సిన ప్రభుత్వాన్ని 9 నెలలకు ముందే రద్దు చేసి ఎన్నికలకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో నాలుగు పార్టీలు అంటే కాంగ్రెస్, తెలుగుదేశం, తెలంగాణ జనసమితి, కమ్యూనిస్టు పార్టీ కలిసి ప్రజాకూటమిగా ఏర్పడటంతో గులాబీ పార్టీకి గట్టి పోటీ ఇచ్చాయి. ఒకా నొక సందర్భంలో గులాబీ పార్టీ అధికారంలోకి రావడం కష్టమే అన్నట్లుగా టాక్ నడిచింది. అయితే జాతీయ సర్వేలు మాత్రం కేసీఆర్ వైపే మొగ్గు చూపుతుండగా లగడపాటి మాత్రం ప్రజాకూటమిదే అధికారం అని చెబుతున్నారు. ఓ వైపు సెంటిమెంటు మరో వైపు ప్రజాకూటమి నుంచి వచ్చిన గట్టి పోటీతో కేసీఆర్ పార్టీ టీఆర్ఎస్ మెజార్టీ స్థానాలు గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందా లేదా... చరిత్రను కేసీఆర్ తిరగరాస్తారా లేదా అనేది తెలియాలంటే ఫలితాల తేదీ డిసెంబర్ 11 వరకు వేచిచూడక తప్పదు.